

మహదేవపూర్ : మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# గడపగడపకూ బీఆర్ఎస్ ప్రచారం

మహదేవపూర్, నవంబర్ 18 : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గడపగడపకూ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. శనివారం మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటంటికి వెళ్లి ప్రచారం చేశారు. పార్టీ మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. మంథని నియోజకవర్గ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, సర్పంచ్ శ్రీపతిబాపు, ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, బీఆర్ఎస్ మహిళా డివిజన్ అధ్యక్షురాలు కే గీత, మండల మహిళా అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, ఎంపీటీసీ చల్ల పద్మా ఓదెలు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జక్కయ్య, పట్టణ అధ్యక్షుడు కూరతోట రాకేశ్, మండల ప్రధాన కార్యదర్శి కిరణ్, మండల యూత్ అధ్యక్షుడు అలీంఖాన్, సీనియర్ నాయకులు అన్కారీ ప్రభాకర్, తడకల రమేశ్, శ్రీహరి, తలారి గట్టయ్య, యూత్ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాటారంలో..**

కాటారం : మండలంలోని ధర్మసాగర్, విలాసాగర్ గ్రామాలలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్ ఆధ్వర్యంలో మహిళలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి మ్యానిఫెస్టోను వివరించారు. ప్రచారంలో ఆర్బీఎస్ మండల అధ్యక్షుడు కే రాజబాబు, మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తోట రాంచందర్, మహిళా మండల అధికార ప్రతినిధి బొల్లం రజినీ, మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్య, ఎస్సీ సెల్ సబ్ డివిజన్ అధ్యక్షుడు చిట్యాల సమ్మయ్య, దుర్గం తిరుపతి, బొడ్డు రాజబాపు, శ్రీలక్ష్మి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

**కాళేశ్వరంలో..**

కాళేశ్వరం : బీఆర్ఎస్ మంథని నియోజక వర్గం అభ్యర్థి పుట్ట మధూకర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కాళేశ్వరం సర్పంచ్ వసంతా మోహన్‌రెడ్డి కోరారు. శనివారం కాళేశ్వరంలోని ఎస్టీ కాలనీ, కొంద్రవాడ, ఎస్సీ కాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రతి వార్డుకు వెళ్లి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామ అధ్యక్షుడు రమేశ్, మాజీ ధర్మకర్త ఓగేశ్, సడవలి, సురేశ్, ఇమ్రాన్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ప్రజల అభిమానంతో మూడోసారి గెలుస్తా

*బీఆర్ఎస్ మానుకోట అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్*

మహబూబాబాద్, నవంబర్18 : మహబూబాబాద్ ప్రజల అభిమానంతో తాను మూడోసారి ఎమ్మెల్యేగా గెలుస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి శంకర్‌నాయక్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం 28, 29 వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి కలిసి గడగడపకూ వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహబూబాబాద్‌కు తాను చేయాల్సినంత అభివృద్ధి చేశానని అన్నారు. ఈ విషయం ప్రజలందరికీ తెలుసని, ఆ నమ్మకంతోనే తనను మళ్లీ గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రచారంలో ప్రజల అభిమానం చూస్తుంటే ఈజీగా గెలుస్తాననే నమ్మకం కలిగిందన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాలకు ప్రజలు నమ్మబోరన్నారు. వారు చూపించే ఆప్యాయత అనురాగాలు తనకు ఉత్సాహాన్నిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో మరిన్ని సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. అంతే స్థాయిలో అభివృద్ధి సాధ్యమైందన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపిస్తే అటు రాష్ట్రంలోనూ ఇటు మహబూబాబాద్‌లోనూ మరింత అభివృద్ధి వేగంగా జరుగుతుందని, సంక్షేమ పథకాలు సవ్యంగా సాగుతాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్ని రకాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఆగిపోతుందన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మార్నేని వెంకన్న, పట్టణ అధ్యక్షుడు గద్దె రవి, యూత్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి, చిట్యాల జనార్దన్, స్థానిక వార్డు ఇన్‌చార్జి మంగళంపల్లి రాజ్‌కుమార్, కౌన్సిలర్ గోగుల అనురాధా రాజు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మహానంది పురస్కారానికి వీరబ్రహ్మాచార్యులు



బయ్యారం, నవంబర్ 18 : తెలుగు వెలుగు సాహితీ వేదిక, జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ అందించే మహానంది పురస్కారానికి బయ్యారం కోదండరామస్వామి ఆలయ పూజారి వీర బ్రహ్మాచార్యులు ఎంపికైనట్లు సంస్థ వ్యవస్థాపకుడు రాజ్ కుమార్ చార్యులు, జాతీయ కన్వీనర్ రంగిశెట్టి రమేశ్, మోహన్ రావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జ్యోతిష్య పురోహిత రంగంలో ఉత్తమ సేవలందించినందుకు పురస్కారానికి ఎంపికైనట్లు పేర్కొన్నారు.

## ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు

*జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక*




మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, నవంబరు 18 : ఎన్నికల విధుల నిర్వహణ, ఏర్పాట్లను పకడ్బందీగా చేపడుతున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. శనివారం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికల విధుల నిర్వహణ తీరును ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి కలెక్టర్ శశాంక పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. సీ విజిల్ యాప్ ద్వారా అధికారులు విధుల నిర్వర్తిస్తున్నారన్నారు. ఎన్నికల వ్యయ ఖర్చులపై అధికారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాలకు రాలేని పరిస్థితుల్లో ఉన్న 80 ఏళ్ల వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు వేసేందుకు డోర్నకల్‌లో 526 మంది, మహబూబాబాద్ నుంచి 471 మందికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ నెల 16 నుంచి 23 వరకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.



అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో, ఎస్సై, వైద్యాధికారులు

## గార్లలో ఓటుహక్కుపై అవగాహన

గార్ల, నవంబర్ 18 : మండల కేంద్రంలోని నెహ్రూ సెంటర్‌లో శనివారం ఓటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని విద్యార్థులతో భారీ ర్యాలీ తీశారు. ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, ఎస్సై బానోత్ వెంకన్న, సీహెచ్‌సీ వైద్యాధికారి రాజ్ కుమార్ జాదవ్, ఉపాధ్యాయులు మాలోత్ శివ, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎంపీ పరామర్శ


డోర్నకల్, నవంబర్ 18: మండల కేంద్రం బాపూజీనగర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏపూరి వెంకటేశ్వర్లు (57) శనివారం అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను ఎంపీ, పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత పరామర్శించారు. వెంకటేశ్వర్లు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో రిటైర్డ్ రైల్వే ఉద్యోగి సుంకు కృష్ణారావు (75) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, అతడి కుటుంబ సభ్యులను ఎంపీ కవిత పరామర్శించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, ఉయ్యాలవాడ ఎంపీటీసీ నున్న మల్లికార్జున్, వార్డు కౌన్సిలర్లు పోటు జనార్దన్, బొరగల్ల శరత్‌బాబు, బాసిక అశోక్, నాయకులు సలీం, టీ హనుమ, భాస్కర్, సుర మధు, గౌస్ పాషా ఉన్నారు.



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ కవిత

# బీఆర్ఎస్‌లో 600 కుటుంబాల చేరిక

గార్ల, నవంబర్ 18 : మండలానికి చెందిన వైఎస్సార్‌టీపీ నుంచి 600 కుటుంబాలు లక్కినేని సుధీర్‌బాబు ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరాయి. వారికి ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియా నాయక్ పార్టీ కుండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతు ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియా నాయక్



కవాతు చేస్తున్న సీఐ సత్యనారాయణ, పారా మిలటరీ దళాలు

## ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

నర్సింహులపేట, నవంబర్ 18: శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలని సీఐ సత్యనారాయణ అన్నారు. శనివారం మండలంలోని ముంగిమడుగు, పెద్దనాగారం, బొజ్జన్నపేట, కౌసల్యాదేవిపల్లి గ్రామాల్లో పారా మిలటరీ దళాలతో కలసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. సమస్యాత్మక గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలపై దృష్టి పెట్టామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిత్యం నిఘాను పటిష్టం చేసి ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై జీ సతీశ్, సీఆర్పీఎఫ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామా సీఎం కేసీఆర్

*బీఆర్ఎస్ నాయకుడు రామచంద్రు నాయక్*

గార్ల, నవంబర్ 18 : సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ నాయకుడు రామచంద్రు నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ డబ్బులతో రాజకీయం చేస్తుందన్నారు. కాంగ్రెస్‌లో కష్టపడిన నాయకులకు గుర్తింపు లేదన్నారు. గిరిజన నియోజక వర్గంలో పొంగులేటి శ్రీనివాస్ పెత్తనం చేస్తున్నాడని విమర్శించారు. ఇల్లెందులో మంత్రి కేటీఆర్ రోడ్డు షోను విజయవంతం చేయాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి హరిప్రియా నాయక్‌ను భారీ మెజార్టీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పథకాలు ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్‌లో పది మంది ముఖ్యమంత్రి అభ్యర్థులు ఉన్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు ఏఎంసీ చైర్మన్ హరిసింగ్ నాయక్, జడ్పీటీసీ ప్రవీణ్ నాయక్, ఎంపీపీ మూడు శివాజీ చౌహాన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేశ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రు నాయక్